# విచక్షణతో ఓటు వేయండి

## వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్, నవంబర్ 19 : ఆలోచన చేసి అభివృద్ధి చేసే వారికి ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం ఆయన వికారాబాద్ పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ మ్యానిఫెస్టోలోని పలు అంశాలు ప్రజలకు వివరించారు. తెల్ల రేషన్ కార్డుదారులకు రూ.5లక్షల బీమా, రూ.400లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ, రైతుబంధు ఎకరానికి రూ.16వేలు అందజేయనున్నట్లు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం వారు వచ్చి ఇక్కడ అభివృద్ధి చేస్తామంటే నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. స్థానికుడైన తనను గుర్తించి మరో సారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. డిగ్రీ కళాశాల, మెడికల్ కళాశాల, బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యేక నిధులు తీసు కొచ్చినట్లు తెలిపారు. ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కమాల్‌రెడ్డి, నాయకులు రాజ్‌కుమార్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వికారాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే నాయకులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత అన్నారు. ఆదివారం పట్టణంలోని ధన్నారంలోపార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ వారు చెప్పే మాయ మాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వారు ఇలాంటి పథకాలు ఎందుకు చేయలేదని నిలదీశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత

## మంత్రి కేటీఆర్‌ను విమర్శిస్తే ఖబడ్దార్

వికారాబాద్, నవంబర్ 19 : మంత్రి కేటీఆర్‌ను కాంగ్రెస్ మాజీ మంత్రి విమర్శలు చేయడం సరికాదని, మరో సారి చేస్తే ఖబడ్దార్ అంటూ బీఆర్ఎస్ నాయకుడు బుస్స శ్రీకాంత్ హెచ్చరించారు. ఆదివారం వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో కరపత్రాలను విడుదల చేయాలన్నారు. ప్రజలు రెండు సార్లు చీదరించుకున్నా మళ్లీ ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడిగేందుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. వికారాబాద్ ప్రాంతంపై ప్రేమ ఉంటే నాడు అసెంబ్లీలో ఒక్క సారిగా నోరు ఎందుకు ఎత్తలేదని ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కాని, నాయకులు కాని వెలగబెట్టిందేమిలేదని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలోనే వికారాబాద్‌లో పలు అభివృద్ధి పలు జరిగినట్లు వివరించారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, నాయకుడు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రోహిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం..



కారు గర్తుకు ఓటేయాలని కోరుతున్న ఆర్తిరెడ్డి , హోటల్‌లో వంటచేస్తూ ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న

తాండూరు, నవంబర్ 19: ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తాడని తాం డూరు అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డి భార్య ఆర్తిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలో బీఆర్ఎస్ నేతలతో పాటు రోహిత్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అబద్దాలను ప్రజలు నమ్మవద్దని , బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి రోహిత్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్‌కు మాతృవియోగం



శాంతాదేవి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

తాండూరు, నవంబర్ 19: గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజూగౌడ్ మాతృమూర్తి శాంతాదేవి కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం రాత్రి తాండూరులో తుదిశ్వాస విడిచారు. మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్నతో పాటు స్థానిక బీఆర్ఎస్ నేతలు, బంధుమిత్రులు ఆదివారం తాండూరులోని వారి నివాసంలో శాంతాదేవి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. రాజుగౌడ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కోస్గిలో అంత్యక్రియలు చేశారు. బంధుమిత్రులు, నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, నేతలు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్ల పరిశీలన



సభ ఏర్పాట్లు పరిశీలించి సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, నవంబర్ 19: పరిగి పట్టణంలో ఈనెల 22వ తేదీన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం జరిగే ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పరిశీలించి పలు సూచనలు చేశారు. సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొనే బహిరంగసభకు నియోజకవ ర్గంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభి మానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కె.శ్రీనివాస్‌రెడ్డి, దోమ సర్పంచ్ కె.రాజిరెడ్డి పాల్గొన్నారు.



పెద్దేముల్, నవంబర్ 19 : మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డీవై నర్సింహులు కారుగుర్తుకు ఓటేసి రోహిత్‌రెడ్డి ని గెలిపించాలని పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కిషన్‌రావు, మెహ రాజ్ పటేల్, పరియాద రవికాంత్, ఉపేందర్, రంగయ్య, కుమ్మరి విఠల్, సత్తార్‌ఖాన్, డీవై ప్రసాద్, మామిళ్ల వెంకట్, శశి కుమార్, బంగ్ల రఘు, మహేష్ గౌడ్, సీహెచ్.వెంకట్, ఖయ్యూం బాండ్, గేల్ (నర్సిం హా), వెంకటయ్య, బ్యాగరి శ్రీను, బాబాన్‌సాబ్‌సత్తార్, కిష్టప్ప, రాం చంద్రి, ఫక్రు తదితరులు పాల్గొన్నారు.

**Format C-1**

**Declaration about criminal cases**

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of the Candidate : **K. Mahesh Reddy**
S/o. K. Harishwar Reddy,
R/o.H.No. 10-12, Baharpet, Pargi
(V&M), Vikarabad Dist., Pin:501501
Cell: 9441113333, 9441119999

Name of Political Party : **Bharat Rashtra Samithi (BRS)**

Name of Election : **Legislative Assembly Election (MLA)**

*Name of Constituency : **Pargi (54)**

**I, K. Mahesh Reddy,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending Criminal Cases | | | Details about cases of conviction of Criminal Offences | |
|---|---|---|---|---|---|
| | Name of the Court | Case No. and Status of case | Section (s) of Acts concerned and brief description of offence (s) | Name of Court & date (s) of Order (s) | Description of offence (s) & Punishment imposed |
| 1. | NIL | NIL | NIL | NIL | NIL |

**Sd/- K. Mahesh Reddy, 54, Pargi Candidate**